క్లుప్తంగా

12న పాదయాత్ర



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.19 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న పాలకుర్తి నుంచి హైదరాబాద్ వరకు నిర్వహించే గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో పాదయాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎండీ సలీం, పోతె సత్యనారాయణ, పోతెపాక వినోద్‌కుమార్, ఇరిగి ఎల్లేష్, బోగరి సైదులు, మైనం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి తహసీల్దార్‌గా పులి సైదులు



నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి తహసీల్దార్‌గా పులి సైదులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సైదులు గట్టుప్పల్ మండలంలో పనిచేసి బదిలీపై నార్కట్‌పల్లికి తహసీల్దార్‌గా వచ్చారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

మునుగోడు, చండూరు(గట్టుప్పల) : ఐసీడీఎస్ మునుగోడు ప్రాజెక్టు ఆధ్వర్యంలో నల్ల గొండ మహిళా ప్రాంగణం సహకారంతో త్వరలో మునుగోడులో ఉచితంగా కుట్టు మిషన్, బ్యూటీషియన్ శిక్షణ ఇవ్వనున్నట్లు సీడీపీఓ కవిత శుక్రవారం ఒక ప్రటనలో తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని మునుగోడు, చండూరు, చిట్యాల, గట్టుప్పల్ మండలాల్లోని 14 నుంచి 18 ఏళ్ల యువతలు తమ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 9848614028ని సంప్రదించాలని కోరారు.

గట్టుప్పల తహసీల్దార్‌గా వెంకటేశ్వర్లు



చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల తహసీల్దార్‌గా వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దారు పులి సైదులు నార్కట్‌పల్లి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. కేతేపల్లి తహసీల్దార్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ఇక్కడికి బదిలీపై వచ్చారు.

12న మేధావుల సమ్మేళనం



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

చిట్యాల : ఈ నెల 12వ తేదీన చిట్యాలలో యువ సంఘర్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ ధ్యేయంగా నిర్వహించనున్న 'మేధావుల సమ్మేళనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్ కోరారు. కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను చిట్యాలలో శుక్రవారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుమోజు రామచారి, పల్లపు బుద్దుడు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, గంజి గోవర్ధన్, గుండాల నరేష్, కంబాలపల్లి సతీష్ కుమార్, రాము, శంకరచారి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి



మల్లయ్య(ఫైల్)

చిట్యాల : మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామ మాజీ సర్పంచ్ కంపె మల్లయ్య (91) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన ప్రస్తుతం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్స్ అసోసియేషన్ చిట్యాల మండల గౌరవాధ్యక్షుడిగా ఉన్నారు. మల్లయ్య మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు.

పేద కుటుంబానికి చేయూత



నగదు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కట్టంగూర్ : మండలకేంద్రానికి చెందిన నిరుపేద చెవుగోని శంకర్ లివర్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ నకిరేకల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ లిటిల్ స్కాలర్స్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం శంకర్‌ను పరామర్శించి రూ.11,111 లను ఆర్థికసాయం అందజేశారు. బాధితుడు గతంలో ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స చేయించుకోవడంతో ప్రస్తుతం చికిత్స చేసుకునే అవకాశం లేకుండా పోయింది. దాతలు ముందుకొచ్చి సాయం అందజేయాలని బాధితుడి భార్య సంధ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, గుండ్ల సైదులు ఉన్నారు.

అధ్వానంగా లింక్ రోడ్డు !

- రోడ్డు సక్రమంగా లేకపోవడంతో పెరుగుతున్న దూరభారం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- శాపల్లి–తొండల్‌వాయి రోడ్డును అభివృద్ధి చేయాలని వేడుకోలు

నార్కట్‌పల్లి : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్లు అధ్వానంగా మారడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో చుట్టూ తిరిగి ప్రయాణం చేయాల్సి వస్తోంది. నార్కట్‌పల్లి నుంచి శాపల్లి గ్రామానికి వెళ్లేందుకు ప్రజలు జువ్విగూడెం నుంచి వెళ్లాల్సి వస్తోంది. గతంలో తొండల్‌వాయి నుంచి శాపల్లికి లింక్ రోడ్డు ఉండేది. ప్రస్తుతం ఈ రోడ్డు అధ్వానంగా మారడంతో జువ్విగూడెం మీదుగా శాపల్లికి 8 కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయవలసి వస్తోంది. లింక్ రోడ్డును అభివృద్ధి చేస్తే ప్రజలకు దూర భారం తగ్గుతుంది.

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

శాపల్లి గ్రామస్తులు ప్రతినిత్యం వివిధ అవసరాల నిమిత్తం మండల పరిధిలోని నార్కట్‌పల్లికి వస్తుంటారు. ఆ గ్రామం నుంచి ఆటోలు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శాపల్లి నుంచి నార్కట్‌పల్లికి 14 కిలోమీటర్లు ఉంటుంది. శాపల్లి–తొండల్‌వాయి లింక్ రోడ్డు అభివృద్ధి చేసినట్లయితే తక్కువ సమయంలో తమ గ్రామానికి చేరుకుంటామని ప్రజలు తెలిపారు. సంబంధిత అధికారులు పరిశీలించి లింక్ రోడ్డును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



తొండల్‌వాయి నుంచి శాపల్లి వరకు అధ్వానంగా ఉన్న లింక్ రోడ్డు

ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోంది



తొండల్‌వాయి నుంచి శాపల్లికి వచ్చే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. దీంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నార్కట్‌పల్లికి పోవాలంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులకు పరిశీలించి రోడ్డు అభివృద్ధి చేయాలి. – జాల రాములు రైతు, శాపల్లి

అధికారులు పట్టించుకోవడం లేదు



ఈ రోడ్డు మీదుగా గతంలో ట్రాక్టర్, ఎడ్ల బండ్లు పోయేవి. ప్రస్తుతం కాలినడకన పోవాల్సి వస్తోంది. నార్కట్‌పల్లి నుంచి శాపల్లి గ్రామానికి వచ్చేవారికి ఈ రోడ్డు ఎంతో ఉపయోగంగా ఉండేది. అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదు. – సిద్దగోని స్వామి, శాపల్లి

రోడ్డును అభివృద్ధి చేయాలి



లింక్ రోడ్డు అభివృద్ధి చేస్తే శాపల్లి, నక్కలపల్లి, పల్లెప హెడ్ గ్రామాలకు నార్కట్‌పల్లి నుంచి వెళ్లేందుకు తక్కువ దూరం ఉంటుంది. అధికారులు పరిశీలించి రోడ్డును అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి. రవాణా సౌకర్యం మెరుగుపడితే ప్రజలు ఇబ్బందులు తొలగుతాయి. – సర్పంచ్ కర్నాటి ఉపేందర్

వైభవంగా శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణం శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పూలతో అలంకరించి కల్యాణ వేదికపై ఆసీనులు చేశారు. పుణ్యావచనం, కంకణధారణ రక్షాబంధన్, జీలకర్ర బెల్లం వంటి కల్యాణ తంతును పండితులు నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్‌శర్మ, సాయిశర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి మెడలో మంగళ సూత్ర ధారణ చేశారు. అనంతరం తలంబ్రాల ఘట్టం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీఎస్ మూర్తి, వేనేపల్లి లక్ష్మణరావు, రావిరాల పూజితవెంకటేశ్వర్లు, పురుషోత్తం, నూకల జైపాల్ రెడ్డి, గోపాలకృష్ణ, మేడం ప్రభాకర్, లింగారెడ్డి, నాగులపల్లి శ్యామ్‌సుందర్, రామచంద్రయ్య, కృష్ణమాచారి, తిరుమలనాథ్, కిరణ్, కృష్ణయ్య, బండారు ప్రసాద్, కన్మంతరెడ్డి శ్రీదేవి, బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, సాయి పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



కల్యాణానికి హాజరైన భక్తులు

గ్రామాభివృద్ధికి కృషి



శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

కట్టంగూర్ : గ్రామాభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని మండలంలోని పరడ గ్రామ సర్పంచ్ పుట్ట స్రృజనవెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆ గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.30లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఆమె ఎంపీటీసీ ఎడ్ల పురుషోత్తం రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాంద్ర భిక్షం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుడిగ సత్తయ్య, వార్డు సభ్యులు పరడ శ్రీను, ఎడ్ల శేఖర్‌రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

దృష్టిలోప నివారణకే కంటి వెలుగు



నల్లగొండలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ మందడి సైదిరెడ్డి



గట్టుప్పల మండలం శేరిగూడెంలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నల్లగొండ టూటౌన్ : ప్రజలకు దృష్టిలోపాన్ని నివారించేందుకే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తోందని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని 5వ వార్డు పరిధి మహిళా ప్రాంగణంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం ఎంతోగానే ఉపయోగపడుతుందన్నారు. ప్రజలందరు కంటి వెలుగు శిబిరం వద్దకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం రూపాయి ఖర్చు లేకుండానే ప్రజలకు కంటి పరీక్షలు చేసి కళ్ల జోడు ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు పున్న గణేశ్, బోయినపల్లి శ్రీనివాస్,గోగుల శ్రీనివాస్‌యాదవ్, సమి, ఊట్కూరు వెంకట్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మూర్తు జాలీ, కంచర్ల ఆనందర్‌రెడ్డి, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల) : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శేరిగూడెం సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ గొరిగె సత్తయ్య అన్నారు. శుక్రవారం గట్టుప్పల మండలం శేరిగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంకెర్ల శంకరమ్మ, వెంకటేష్, డాక్టర్ సాయి ప్రకాష్, డీసీఓ సుమంత్‌చారి, పీఎంఓ జీ, అనిత, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

నార్కట్‌పల్లి : మండలంలోని ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో ఎంపీపీ నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి సమస్య రాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి కొండయ్య, చింత సుధాకర్, మాజీ సర్పంచ్ కుశల్‌రెడ్డి, వార్డు సభ్యులు అల్లి రామచంద్రన్, లెనిన్, దాసరి సత్యనారాయణ, నాయకులు మల్లం అంజయ్య, చింత సైదులు, బెల్లి స్టాలిన్, చింత విక్రమ్, చింత మహేష్ తదితరులు ఉన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ

విద్యార్థులకు మాక్ పోలింగ్



మాక్ పోలింగ్‌లో ఓటు వేస్తున్న విద్యార్థులు

కేతేపల్లి : ఓటుహక్కు ప్రాధాన్యత, ఎన్నికల నిర్వహణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నంద్యాల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించి ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవని, ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఎన్నికల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఉపాధ్యాయులు వి.రఘువీర్, జి.వెంకట్‌రెడ్డి, ఆర్.శ్రీధర్‌రెడ్డి, ఎం.సతీష్‌రెడ్డి, కె.సైదులు, ఖాజా అసిఫోద్దీన్, బి.రవి పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై కళాజాతా

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఇటీవల చందుపట్ల గ్రామ ప్రజలు ఊరికి కీడు వచ్చిందని ఒక్కరోజు ఇళ్లు విడిచి వన భోజనాలకు వెళ్లిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో నకిరేకల్ సీఐ వెంకటయ్య ఆధ్వర్యంలో పోలీస్ కళాజాతా బృందం గ్రామంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రంగారెడ్డి, శంకర్, గోపీ కృష్ణ, ఏఎస్ఐలు భూపతి లింగయ్య, చారి, సిబ్బంది మధుకర్, జనార్దన్ తదితరులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకటయ్య

షార్ట్ సర్క్యూట్‌తో దుస్తుల షాపు దగ్ధం

చండూరు : మున్సిపల్ కేంద్రంలోని ఓ దుస్తుల షాపులో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో దుకాణం దగ్ధమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చండూరు పట్టణంలోని న్యూ బాంబే రెడిమేడ్స్ షాపు యాజమాని జగదీశ్వర్ మధ్యాహ్నం సమయంలో భోజనం చేసేందుకు ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో షాపులోని ఫర్నిచర్, దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ నవీన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నర్సింహారెడ్డి మృతి సీపీఐకి తీరని లోటు



మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

చండూరు : అనునిత్యం పేద ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించిన మందడి నర్సింహారెడ్డి మరణం సీపీఐకి తీరని లోటు అని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం బంగారుగడ్డలోని మాజీ జెడ్పీటీసీ మాదగోని విజయలక్ష్మి ఇంట్లో నిర్వహించిన సీపీఐ చండూరు మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చండూరు మండల కేంద్రంలో నర్సింహారెడ్డి స్మారక స్తూపాన్ని పార్టీ నిర్మిస్తుందని తెలిపారు. జిల్లా కౌన్సిల్ సభ్యుడు నలపరాజు రామలింగయ్య అధ్యక్షుడు జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మాదగోని విజయలక్ష్మి, పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగల వెంకటేష్, దోటి వెంకన్న, బండమీది వెంకన్న, సీహెచ్ ఉషయ్య జెల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

నల్లగొండ రూరల్ : అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు లేనివారికి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. నల్లగొండలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి మౌలిక వసతులు కల్పించకపోవడంతో అవి శిథిలావస్థకు చేరి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పించి పట్టణంలో అద్దె నివాసల్లో ఉంటున్న వారికి కేటాయించాలన్నారు. అనంతరం తహసీల్దార్ మందడి నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దండెంపల్లి సత్తయ్య, ఆవాస్, హాషం, పాలడుగు నాగార్జున, సలీం, సరోజ, నరేష్ పాల్గొన్నారు.

చండూరు : సొంత ఇంటి స్థలం ఉన్న నిరుపేదలందరికీ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. శుక్రవారం చండూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సొంత ఇంటి స్థలం ఉన్నవారికి రూ.3 లక్షలు ఇస్తామని చెప్పడం సరైంది కాదన్నారు. ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు సరిపోవని, ఐదు లక్షల రూపాయలకు పెంచాలని అన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. సీపీఎం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, చిట్టిమల్ల లింగయ్య, పాశం లింగయ్య, సీఐటీయూ మున్సిపల్ అధ్యక్షుడు చిన వెంకన్న, సీపీఎం మండల కమిటీ సభ్యురాలు గౌసియా బేగం, ప్రజా సంఘాల నాయకులు నారపాక శంకరయ్య, బొందు సైదులు, నారపాక నరసింహ, లింగమ్మ, సైదమ్మ, కలమ్మ, మనోహర పాల్గొన్నారు.

గట్టుప్పలలో..

చండూరు(గట్టుప్పల) : ఇంటి స్థలం కలిగిన నిరుపేదలకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గట్టుప్పల తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఎండీ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చాపల మారయ్య, సీపీఎం గట్టుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి కర్నాటి మల్లేశం, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, నగేష్, దోటి శేఖర్, అచ్చిన శ్రీనివాసులు, వల్లూరి శ్రీశైలం, ఖమ్మం రాములు, రబ్బాని పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

నకిరేకల్ : అర్హులైన నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల, కల్లు గీత సంఘం రాష్ట్ర నేత రాచకొండ వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ అర్హులైన వారికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తహసీల్దార్ ప్రసాద్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. మర్రి వెంకటయ్య, కొప్పుల అంజయ్య, మర్రి బక్కయ్య, లగిశెట్టి వెంకటయ్య, మర్రి బక్కయ్య, లగిశెట్టి శ్రీనివాస్, పుట్ట సత్తయ్య, ఇందిర, నాగమణి, శశికళ, వంటెపాక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట

మునుగోడు : నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు అందించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండా శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, రైతు సంఘం నాయకులు సాగర్ల మల్లేష్, అనుమయ్య, వీరముల్లు, నారబోయిన నర్సింహ, బొందు అంజయ్య, సింగపంగ గౌరయ్య, సత్తయ్య, ముత్యాలు, రజిత, ఇద్దయ్య పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇంటి స్థలాలను ఇవ్వాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. గుండ్రాంపల్లిలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేయాలని, నేరడ, ఉరుమడ్ల, వట్టిమర్తి, చిన్నకాపర్తి, తాళ్ళవెల్లెంల గ్రామాల్లో గతంలో కేటాయించిన ఇంటి స్థలాలను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జిట్ట సరోజ, నారబోయిన శ్రీనివాస్, మెట్టు నర్సింహ, కల్లూరి కుమారస్వామి, లోడే విష్ణుమూర్తి, జోగు లక్ష్మయ్య, పంది నరేష్, పాల లక్ష్మయ్య, కోనేటి యాదయ్య వీరయ్య పాల్గొన్నారు.

ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు ఇవ్వాలి

మర్రిగూడ : ఇంటి స్థలం ఉన్న పేదవారు ఇళ్లు నిర్మించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డీటీ తారకరామన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లు నిర్మించుకోవడానికి రూ.3లక్షలు సరిపోవని, రూ.5లక్షలు అందించి ఆదుకోవాలని కోరారు. కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, పెరుమాండ్ల మంజుల, సునీత, ఉరిపక్క వెంకటయ్య, ఎడ్ల నరసింహ, రాధిక, జంపాల రాఘవేంద్ర, గిరి చిన్న యాదమ్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



నకిరేకల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు



చిట్యాల : ధర్నా చేస్తున్న నాయకులు



మునుగోడు : ధర్నా చేస్తున్న నాయకులు



గట్టుప్పల : వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



చండూరు : వినతిపత్రం అందిస్తున్న నాయకులు



మర్రిగూడ : ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

నల్లగొండ టూటౌన్ : లింగమంతుల స్వామి జాతర సందర్భంగా చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. శుక్రవారం నల్లగొండ పట్టణం మర్రిగూడ బైపాస్ సమీపంలో ఉన్న లింగమంతుల స్వామి ఆలయం వద్ద చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్, కౌన్సిలర్ ఊట్కూరు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న చైర్మన్ సైదిరెడ్డి

5న అఖిల భారత బంజారా సేవా సంఘం ఎన్నికలు

నల్లగొండ టౌన్ : అఖిల భారత బంజారా సేవా సంఘం జిల్లా కమిటీని రద్దు చేస్తూ ఈ నెల 5న సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకుంటామని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంగోతు ప్రవీణ్‌నాయక్ తెలిపారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఎన్నికల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల పరిశీలకులుగా ట్రైకార్ చైర్మన్ ఇ.రాంచందర్‌నాయక్ హాజరుకానున్నారన్నారు. జగన్‌సింగ్‌నాయక్, లచ్చూనాయక్, నాగార్జుననాయక్, నర్సింహనాయక్, నగేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని ఎం గౌరారం గ్రామానికి చెందిన గోనె రామారావు కిడ్నీకి సంబంధించిన చికిత్స తీసుకోవడంతో ముందుల ఖర్చుల నిమిత్తం ఆయనకు బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజుయాదవ్ శుక్రవారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అదే గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి బలిపీఠ ప్రతిష్ఠాపన, ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగొండ మండలంలోని తొరగల్ గ్రామానికి చెందిన జయమ్మ మృతి చెందగా ఆమె కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న పిల్లి రామరాజు